# డల్లాస్‌లో టాంటెక్స్ సంక్రాంతి సంబరాలు



డల్లాస్: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) కాలనీ నగరంలోని కాలనీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సుమారుగా 1000 ప్రవాస తెలుగువారు హాజరయ్యారు. అమెరికన్ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమయింది. తదనంతరం ప్రదర్శించిన సంప్రదాయ, జానపద, సినిమా నృత్యాలు, సినిమాపాటలు, కామెడీ స్కిట్‌తో ప్రేక్షకులను అలరించాయి. 'హరివిల్లు' పేరుతో సాగిన విభావరి ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో స్థానిక గాయనీ గాయకులైన రామం దేవరాజు, విక్రం గండికోట, సాంబ కర్నాటి, ప్రియ, మైత్రి, దివ్య ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. నీలేష్, విన్సెంట్, వెంకట్ ములుకుట్ల వాయిద్య సహకారం అందించారు. వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన సుభాష్ నెలకంటి, రాజేశ్వరి ఉదయగిరి, సురేష్ మండువ మధ్యలో హాస్యాన్ని జోడించి కార్యక్రమాన్ని మరింత రంజింప చేశారు.



టాంటెక్స్ పూర్వ అధ్యక్షురాలు శ్యామల రుమాల్ల 2009 నూతన కార్యవర్గంగా ఎన్నికైన శ్రీధర్ కొర్సపాటి (ప్రెసిడెంట్), చంద్ర కన్నెగంటి (ప్రెసిడెంట్ ఎలెక్ట్), ఎన్నెమ్మెస్ రెడ్డి (వైస్ ప్రెసిడెంట్), గీత దమ్మన్న (సెక్రటరీ), సురేష్ మండువ (జాయింట్ సెక్రటరీ), వెంకట శేషారావ్ బొడ్డు (ట్రెజరర్), సుభాష్ నేలకంటి (జాయింట్ ట్రెజరర్), అనంత్ మల్లవరపు, రాజేష్ పిల్లమరి, వెంకట్ ములుకుట్ల, రామకృష్ణ కొరడా, రామానాయుడు సూర్యదేవర, స్వరూప్ కుందూరు, పవన్ నెల్లుట్ల, శ్రీనివాస్ గుణుకుల, సుబ్బారావ్ పొన్నూరు, వెంకట్ రెడ్డి ముసుకు ని సభకు పరిచయం చేశారు, వారితో పాటు బోర్ట్ ఆఫ్ ట్రస్టీస్ రవీంద్ర పండిటి,ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సత్యన్ కల్యాణ్ దుర్గ్, రాం యలమంచిలి, శ్రీధర్ కోడెలను సభకు పరిచయం చేశారు.



నూతన అధ్యక్షుడు శ్రీధర్ కొర్సపాటి సంస్థకు చేయూతనిస్తున్న సభ్యులకు, సమర్పకులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన కార్యవర్గం యువతకు, మహిళలకు మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు వస్తుందని తెలిపారు. తెలుగు నేర్చుకుంటున్న విద్యార్థుల్లో ఉత్సాహం నింత్రీందుకు తానా సెక్రటరి తోటకూర ప్రసాద్ యుటీ ఆస్టిన్‌లో తెలుగు నేర్చుకుంటున్న అమెరికన్ విద్యార్థి బ్రైస్ రాబిన్సన్‌ను సభకు పరిచయం చేశారు. తెలుగు అధ్యాపకులు అప్పర్ కుడా ఇందులో పాల్గొన్నారు. గీత దమ్మన్న వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.